క్లుప్తంగా

అన్నదానం



జనగామ: జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వరి అనాథవృద్ధాశ్రమంలో రాజన్న యువసేన జిల్లా అధ్యక్షుడు బండి రాకేష్ గౌడ్ సోదరుడు దివంగత రవితేజ జయంతిని పురస్కరించుకుని బుధవారం పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో జోగు భాస్కర్, శ్రీనివాస్, జోగు ఉదయ్, సంతోష్, సాయిరాం, రంజిత్, శివ, రోహిత్, నామాల సిద్ధులు గౌడ్, మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్ ఉన్నారు.

నియామకం

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లుకు చెందిన పారెడ్డి సత్యనారాయణరెడ్డిని కిసాన్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్‌గా నియమిస్తూ కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ పిన్నింటి నారాయణరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలం నుంచి సత్యనారాయణరెడ్డి కిసాన్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించి కిసాన్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించినట్లు పేర్కొన్నారు.

రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

నర్మెట: అసెంబ్లీ సమావేశాల్లో దివ్యాంగుల కోసం రాజకీయ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని, స్థానిక సంస్థల్లో కోఆప్షన్ మెంబర్లుగా దివ్యాంగులకు అవకాశమివ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయారపు ఉపేందర్, గ్రాడ్యుయేట్స్ జిల్లా అధ్యక్షుడు పేరబోయిన శ్రీధర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అధికార ప్రతినిధి కళ్యాణం రాజు, మోడెం రాజు, కాసు కనకయ్య, గడ్డం ఉమారాణి, రవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు విమర్శలకే పరిమితం

రఘునాథపల్లి: ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిలు ఒకరిపై ఒకరు విమర్శించుకోవడంతోనే సరిపోతుందని, ప్రజలను పట్టించుకునే తీరిక వారికి లేదని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ) సభ్యుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ ఆరోపించారు. బుధవారం మండలంలోని గోవర్ధనగిరిలో వరదలతో దెబ్బతిన్న రోడ్లు, నష్టపోయిన రైతులు, ఇళ్లు కూల్పోయిన బాధితులను ఆయన పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కండ్లకోల సత్యనారాయణ, కొన్నె మల్లయ్య, ముసిపట్ల మల్లికార్జున స్వామి, ముసిపట్ల నాగేష్, కంచర్ల పోచయ్య, వినేష్, చింటూ ఉన్నారు.

ఎంపీ బాపురావును సస్పెండ్ చేయాలి

నర్మెట: గిరిజనులను ఎస్టీల జాబితానుంచి తొలగించాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ సోయం బాపురావును సస్పెండ్ చేయాలని సేవాలాల్ సేన మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం చౌరస్తాలో బుధవారం నిరసనతెలిపిన నాయకులు బాపురావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎస్టీల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల జిమ్మిక్కులు చేయొద్దని, రాష్ట్రంలో పలు తండాలు అభివృద్ధికి నోచుకోక కొందరు గిరిజనులు తమపిల్లలను సహితం అమ్ముకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఉపాధ్యక్షుడు సుమన్, అశోక్, రామన్న, అర్జున్, సురేష్, ప్రవీణ్, వీరేందర్, సాయి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముస్కు ఆంజనేయులు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా, బుధవారం ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఆర్థికసాయం అందించారు. రాష్ట్ర సాంస్కృతిక సేన అధ్యక్షుడు చక్రాల రఘు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

లింగాలఘణపురం: మండలంలోని వడిచర్లకు చెందిన కానుగంటి హరీశ్ (21) గత నెల 31న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. కొంతకాలంగా హైదరాబాద్‌లో ఉంటున్న హరీశ్ అనారోగ్యం పాలయ్యాడు. దీంతో మానసికంగా కృంగిపోయి ఇటీవలే స్వగ్రామానికి వచ్చి ఆత్మహత్య చేసుకొనేందుకు పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి జనగామ ఏరియా ఆస్పత్రికి అక్కడి నుంచి హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు.

అర్హులందరికీ 'బీసీ బంధు'

చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



జనగామ: బీసీ బంధు చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

జనగామ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ బంధు పథకం అర్హులందరికీ వర్తింపజేస్తామని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. పట్టణంలోని సూర్యాపేటరోడ్డున ఉన్న భ్రమరాంబ కన్వెన్షన్‌లో బుధవారం నియోజకవర్గ స్థాయి రూ.లక్ష స్కీం బీసీ బంధు చెక్కుల పంపిణీలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 300 మందికి బీసీ బంధు చెక్కులు అందించామని, మిగతా వారికి నెలల వారీగా అందజేసే బాధ్యత తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పూలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పి.జమునలింగయ్య, ఆర్డీఓ మురళీకృష్ణ, జనగామ, సిద్దిపేట బీసీ వెల్ఫేర్ అధికారులు రవీందర్, మురళి, జెడ్పీటీసీ నిమ్మతి దీపిక, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు కర్రె శ్రీనివాస్, బండ పద్మ, వాంకుడోతు అనిత, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మిద్దెపాక లెనిన్, సందీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలి

బచ్చన్నపేట : వయసు 18 ఏళ్లు నిండి వాహనాలు నడిపే యువతీ యువకులు డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న పలువురికి మండల కేంద్రంలో డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను అందజేసి మాట్లాడారు. దరఖాస్తుతో ఎస్ఎస్‌సీ మెమో, పాన్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు అందజేయాలని, ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణంరాజు, మల్లారెడ్డి, నర్సింహులు, మధుప్రసాద్ పాల్గొన్నారు.

టార్పాలిన్ అందజేత

తరిగొప్పుల: ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నష్టపోయిన వృద్ధ బాధితురాలిని ఆదుకొని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని మరియాపురం గ్రామానికి చెందిన గాదె నక్షత్రమ్మ పెంకుటిల్లు ఇటీవల కురిసిన వర్షాలకు పాక్షికంగా దెబ్బతిని ఉరిసింది. దీంతో బాధితురాలు బుధవారం ఎమ్మెల్యేను కలిసి తన గోడును వెళ్లబోసుకుంది. దీంతో చలించిన ఆయన ఇంటిపై కప్పుకోవడానికి టార్పాలిన్ కవర్‌ను అందజేశారు. అదేవిధంగా బస్ చార్జీలు అందించి పంపించారు.

పరామర్శ

జనగామ రూరల్: పసరమడ్లకు చెందిన కుర్రెముల శికుమార్ తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రగాయాలు కాగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: టీఎస్ ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తూ అందులో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేలా సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయంతో వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. టీఎస్ ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తూ 43,373 మంది ఎంప్లాయీస్‌ను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ, 20,555 మంది వీఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్న సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంప్లాయీస్, వీఆర్‌ఏల ఆత్మీయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్టీసీ ఉద్యోగులు, వీఆర్‌ఏలతో కలిసి సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి మాట్లాడారు. జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ రేఖ, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, చిల్పూరు దేవస్థాన చైర్మన్ శ్రీధర్‌రావు సర్పంచ్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీలక్స్ బస్సులకు హాల్టింగ్ కల్పించాలి

స్థానిక బస్టాండ్‌లో ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులకు హాల్టింగ్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సతీష్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను కోరారు. స్థానిక బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆర్‌టీసీ ఉద్యోగులు, వీఆర్ఏల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేను కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ పేరుకు డివిజన్ కేంద్రంగా ఉందని, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులకు ఇక్కడ హాల్టింగ్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏసీపీ, ఆర్డీఓ

ఘన్‌పూర్‌కు నూతన ఏసీపీగా వచ్చిన ఎస్.శ్రీనివాసరావు, ఆర్డీఓ వాసం రామ్మూర్తి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎమ్మెల్యే వారికి శాలువా కప్పి అభినందించారు.

జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న శ్యాం

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 6వ తేదీన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గం కేంద్రంలోని కేఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, అన్ని అనుబంధ సంఘాల సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యాం కోరారు. నియోజకవర్గం కేంద్రంలో బుధవారం జిల్లా కోఆర్డినేటర్ బుట్ట మహేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో మాదిగ ఉపకులాల ఆగ్రహం బీజేపీ రుచి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో రాజశేఖర్, కిషోర్, నిర్మల, భాస్కర్, నలిమెల నాగరాజు, శ్రీధర్, గోవిందు అశోక్, శ్రీనివాస్, నవీన్, స్వామి, రామ్ తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాల పెంపునకు 'తొలిమెట్టు'



మాట్లాడుతున్న గ్రేస్‌కేజీయారాణి

కొడకండ్ల: ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కావాల్సిన సామర్థ్యాలను పెంపొందించేందుకు తొలిమెట్టు శిక్షణ దోహదపడుతుందని మండల నోడల్ ఆఫీసర్ గ్రేస్‌కేజీయారాణి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు మొదటి దశ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మూడు విడుతలుగా శిక్షణ నిర్వహిస్తామని, బోధనలో ఉపయోగకరమైన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుధాకర్, సహోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల పైమెట్టుకు తొలి మెట్టు దోహదం

దేవరుప్పుల: రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల బంగారు భవితకు దోహదపడుతుందని చిన్నమడూర్ కాంప్లెక్స్ హెచ్ఎం ఈదునూరి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు కనీస అభ్యసన సామర్థ్యాల పెంపుకు తొలిమెట్టు శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు.

గీతకార్మికుల సంక్షేమానికి కృషి



లింగాలఘణపురం/కొడకండ్ల: కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. మండలంలోని నెల్లుట్లకు చెందిన గీత కార్మికుడు కుర్రెముల మధుసూదన్ ఇటీవల తాటిచెట్టుపైనుంచి పడి గాయాలు కావడంతో అతనికి కార్పొరేషన్ నుంచి తక్షణసాయంగా రూ.15వేల చెక్కును బుధవారం అందజేశారు. కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపి, జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ రాజేశ్, నాయకులు మహేందర్, వెంకటేష్, రమలింగం, చంద్రయ్య, చిన్నసోమయ్య, యాదగిరి పాల్గొన్నారు. అలాగే కొడకండ్ల మండలంలో ఇటీవల తాటిచెట్టుపైనుంచి పడి మృతి చెందిన చెరుకు సైదులు కుటుంబాన్ని ఆయన పరామర్శించి కార్పొరేషన్ నుంచి తక్షణ సాయం కింద మంజూరైన రూ.25వేల చెక్కును అందజేశారు. అనంతరం బొమ్మగాని ఎల్లయ్య కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ, విక్రంగౌడ్, సిందె రామోజీ, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి



శాంతి ర్యాలీ తీస్తున్న క్రైస్తవులు

రఘునాథపల్లి: మణిపూర్‌లో శాంతి భద్రతలను రక్షించి క్రైస్తవులను కాపాడుతూ శాంతిని నెలకొల్పాలని మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో క్రైస్తవులు బుధవారం మండల కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. వీరికి కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ, ఎంఎస్‌ఎఫ్‌లు మద్దతుగా నిలిచారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని ప్లకార్డులు చేతపట్టి సేవ్ మణిపూర్ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీ ఖిలాషాపూర్ రోడ్డు నుంచి బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన అత్యాచారాలు అనాగరికమని, సభ్యసమాజం వీటిని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ గంగా భవానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ అధ్యక్షుడు బానోత్ జయరాజు, సందీప్‌పాల్, సుధాకర్, హైడెన్, రాజేష్, సుకుమార్, జాన్, జోసెఫ్, ప్రభాకర్, వెంకటస్వామి, రాకేష్, వివిధ పార్టీల నాయకులు సింగపురం ఇమ్మానియేల్‌రాజు, కోళ్ల రవిగౌడ్, తాళ్లపల్లి వెంకటస్వామి, గంగాపురం మహేందర్, జేరితుల సుధాకర్, ముసిపట్ల నరేష్‌బాబు, మహేందర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావమే పనితీరుకు నిదర్శనం



అంజమ్మను సత్కరిస్తున్న జెడ్పీ చైర్మన్

జనగామ: విధి నిర్వహణలో చూపించే అంకితభావమే పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మనపేరు పదికాలాల పాటు గుర్తు ఉంచుకుంటారని జెడ్పీ చైర్మెన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓం సాయి ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన జెడ్పీ కార్యాలయ సహాయకురాలు కంసాని అంజమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ సమయంలో ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహించినప్పుడే అందరి మన్నలు పొందగలుగుతారన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన అంజమ్మను జెడ్పీ చైర్మన్‌తో పాటు అతిథులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. జెడ్పీ సీఈఓ వసంత, ఎంపీడీఓ హాశీం, జెడ్పీ సూరింటెండెంట్ రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవు



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఆర్డీఓ తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులకు బదిలీలు తప్పవని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ వాసం రామ్మూర్తి అన్నారు. ఘన్‌పూర్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న పూల్‌సింగ్‌చౌహాన్ మేడ్చల్ మల్కాజిగిరికి బదిలీ అయ్యారు. ఈ మేరకు బదిలీపై వెళ్తున్న పూల్‌సింగ్‌చౌహాన్‌కు స్థానిక తహసీల్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బందితో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మీడియా బాధ్యులు బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పటికైనా బదిలీలు తప్పవని, విధి నిర్వహణలో నిస్వార్థంగా, అకింతభావంతో పనిచేసేవారికి గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

సంతలో వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న బాలరాజు

నర్మెట: మండలకేంద్రంలో ప్రతీ బుధవారం నిర్వహిస్తున్న వారాంతపు సంతలో మౌలిక సదుపాయాలు కలుగజేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు డిమాండ్ చేశారు. అంగడి ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి గుంతలు పూడ్చి, తాగునీటి సౌకర్యం, జీవాలకు నీటి తొట్లు, విశ్రాంతికోసం రేకుల షెడ్లు, మరుగుదొడ్లు మూత్రశాలలు, వాహనాలకోసం డక్కా తదితర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అన్నారు. జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేర నర్మెట అంగడిని పరిశీలించిన ఆయన చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం కారణంగా అంగళ్లు మూతపడి చిరువ్యాపారులు రోడ్డున పడుతున్నారని అన్నారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్కల గట్టయ్య, శ్రీపతి కుమార్, నక్కల రాజు, సిద్దయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేయించాలి



బచ్చన్నపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలందరికీ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించాలని వైద్యాధికారి ఝాన్సీ అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూర్ అంగన్‌వాడీ కేంద్రం-1లో చదువుకునే పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అలాగే పలువురు గర్భిణులు, బాలింతలకు బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. టీచర్ ప్రేమలత, సూపర్‌వైజర్ కవిత, ఏఎన్ఎం సునంద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఇంకుడుగుంతలు నిర్మించాలి

బచ్చన్నపేట: అన్ని గ్రామాల్లో ఇంకుడుగుంతలు నిర్మించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి పాటుపడతాం

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పాటుపడతామని పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బట్టమేకల లక్ష్మయ్య (మల్కాపూర్), జిల్లా ఉపాధ్యక్షుడు మామిడాల యాదిరెడ్డి(చిన్నపెండ్యాల) అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు బుధవారం కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి కమిటీలను ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌కు చెందిన బంద్రు బాలమ్మ కుటుంబ సభ్యులకు సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. బుధవారం ఆర్థికసాయం అందించిన అనంతరం మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాలకు తన వంతు తోడ్పాటును అందిస్తానని తెలిపారు.

విస్నూరులో..

పాలకుర్తి: విస్నూరులో ఇటీవల మృతి చెందిన బీజేపీ కార్యకర్త జనగామ సాయి కుమార్ కుటుంబాన్ని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ పరామర్శించి బుధవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దామోదర్ రెడ్డి, శ్రీకాంత్, సంపత్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు తప్పవు

దేవరుప్పుల: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు తప్పవని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగె సందీప్ అన్నారు. 'చలో రాజ్‌భవన్' ముట్టడికి వెళ్లిన విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక ప్రభుత్వం జూనియర్ కళాశాలలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలు చేస్తోందన్నారు. నాగపూర్, సాయి, అర్జున్ ప్రమోద్, రానా, అశ్విని, మల్లిక, త్రివేణి, శ్రీను, ఫిరోజ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండలంలోని పడమటి కేశ్వాపూర్ సర్పంచ్ గిద్దెల రమేష్ అన్నారు. బుధవారం ముండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ సిబ్బంది 28వ రోజు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.

తల్లి పాలల్లోనే ముర్రుపాలు

దేవరుప్పుల: తల్లి పాలల్లోనే పిల్లలకు ముర్రుపాలు లభిస్తాయని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. బుధవారం సీతారాంపురంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా గణేష్



దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా నీర్మాలకు చెందిన కాడబోయిన గణేష్‌ను నియమించినట్లు ఆ విభాగం జిల్లా చైర్మన్ లోకుంట్ల ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగి ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సామాజిక న్యాయం చేకూర్చేలా పాటుపడుతానని అన్నారు.

కల్వర్టుకు మరమ్మతు

జఫర్‌గఢ్: మండలంలోని కోనాయిచలం శివారులో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టుకు సర్పంచ్ సౌంటిరెడ్డి సంపత్‌రెడ్డి బుధవారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగరం క్రాస్ రోడ్డు నుంచి కోనాయిచలం మీదుగా హనుమకొండ వెళ్లే ప్రధాన రహదారిలో కల్వర్టు ఇటీవలి వర్షాలకు కోతకు గురైందన్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతుండగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కాగా, డీఈ రాజగోపాల్‌రావు, ఏఈ రామకృష్ణరావు స్పందించడంతో వారి ఆదేశాల మేరకు కల్వర్టుకు మరమ్మతులు చేశామన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

చిల్పూరు: వానాకాలం సీజన్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే అవకాశం ఉన్నందున పాడి రైతులు పశువులకు నివారణ టీకాలు వేయించాలని మల్కాపూర్ పశువైద్యాధికారి ముడికె అనేష్ కోరారు. మండలంలోని మల్కాపూర్ ప్రైమరీ వెటర్నరీ సెంటర్‌లో బుధవారం పశువులకు టీకాల ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

కేసు నమోదు

దేవరుప్పుల: ధరావత్ తండా పరిధి గోప్యానాయక్ తండాకు చెందిన ధరావత్ సుగుణ అనే మహిళా రైతు వ్యవసాయ భూమిలో బుధవారం అదే తండాకు చెందిన రౌడీషీటర్ బానోత్ ఉపేందర్ పైపులైన్‌ను ధ్వంసం చేశాడు. ఈ విషయమైన బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపారు.

కాల్వల్లో చెత్త తొలగింపు

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లులో సైడ్ కాల్వల్లో పేరుకపోయిన చెత్తాచెదారాన్ని ఉప సర్పంచ్ నాయిని నరేష్ స్వయంగా తొలగించే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో సైడ్ కాల్వలు, కాలనీల్లో చెత్తాచెదారం పేరుకపోవడంతో తొలగించినట్లు తెలిపారు.

గుప్పుమంటున్న గుడుంబా

చిల్పూరు: ఎక్సైజ్ శాఖ వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో గుండుంబా గ్రామాల్లో గుప్పుమంటుంది. మండలంలోని శ్రీపతిపల్లిలో సమయపాలన లేకుండా గుడుంబా విచ్చల విడిగా, ఇష్టాను సారంగా తయారు చేసి అమ్మకాలు చేస్తుండడంతో అది తాగిన వారు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఇక ఎక్సైజ్ శాఖ వారు మాత్రం కేవలం చిన్నతండాలను ఎంచుకుని నామమాత్రపు దాడులు చేయడం, పెద్ద మొత్తంలో తయారు చేసి విక్రయించే వారిని పట్టించుకోకపోవడంతోనే గ్రామంలో ఏరులై పారుతుందని ప్రజలు ఆరోపిస్తున్నా రు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుడుంబా విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు.

సామాజిక సేవలో లయన్స్ క్లబ్



బచ్చన్నపేట: సామాజిక సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలను ఇక ముందు కూడా కొనసాగిస్తామని క్లబ్ మండల అధ్యక్షుడు నరెడ్ల బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా పలువురికి పులిహోర ప్యాకెట్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

స్టేషన్‌ఘన్‌పూర్: సేవలు అందించడంలో స్టేషన్‌ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని క్లబ్ దత్తత గ్రామమైన ఇందిరానగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ, గ్రామస్తులకు గవర్నర్ సమక్షంలో అన్నదానం చేశారు.

జేఎల్ఎంకు సన్మానం

దేవరుప్పుల: ఇటీవల ఎడతెరిపి లేని వర్షాలకు ధర్మాపురంలో కరెంటు పునరుద్ధరణ కోసం చెరువులో తెప్పపై వెళ్లి సాహసోపేతంగా విధులు నిర్వర్తించిన జేఎల్ఎం రెహమాన్‌ను దేవరుప్పుల లయన్స్ క్లబ్ ఘనంగా సన్మానించింది. అనంతరం జిల్లా గవర్నర్ వెంకటేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా బియ్యం, పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్ రమాదేవి, క్లబ్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అశోక్ రెడ్డి, పెద్ద ఉప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.